# ప్రజాశీర్వాద సభను విజయవంతం చేయాలి

**రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర**

భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): వచ్చే నెల 5న కొత్తగూడెంలో జరుగనున్న సీఎం కేసీఆర్ ప్రజాశీర్వాద సభను విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. కొత్తగూడెం జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుతో కలిసి పార్టీ ముఖ్యనేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో మళ్లీ గెలిచేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. దేశంలో ఎక్కడా అమలు చేయని సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణలోనే అమలవుతున్నాయన్నారు. పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి కొత్తగూడెంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావును గెలిపించుకోవాలన్నారు. కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తనను సంప్రదించవచ్చన్నారు. ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ.. ప్రజలంతా బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు తనను గెలిపించి ఆశీర్వదించాలన్నారు. సమావేశంలో పార్టీ పినపాక ఎన్నికల ఇన్‌చార్జి కోనేరు సత్యనారాయణ, జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, పార్టీ అధికార ప్రతినిధి జేవీఎస్ చౌదరి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, నాయకులు కాసుల వెంకట్, మండే వీరహనుమంతురావు, బత్తుల వీరయ్య, భూక్యా రాంబాబు, కొత్వాల శ్రీనివాసరావు, బరపటి వాసుదేవరావు, పూసల విశ్వనాథం, లక్కినేని సత్యనారాయణ, ఉమర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య

# సీఎం సభకు భారీగా జనసమీకరణ చేయాలి

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య**

కల్లూరు, అక్టోబర్ 30: కల్లూరులో వచ్చే నెల 1న జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య పిలుపునిచ్చారు. కల్లూరులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం సభ ప్రారంభమవుతుందన్నారు. జానపద గాయని మధుప్రియ బృందం గీతాలపన సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందన్నారు. సభలో సుమారు 70 వేల మంది కూర్చునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశామన్నారు. సభకు విచ్చేసిన ప్రజలు, నాయకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. 9వ తేదీన తాను నామినేషన్ దాఖలు చేస్తున్నానని ప్రకటించారు. తన వెంట భారీగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే తన మొదటి విడత ఎన్నికల ప్రచారం పూర్తికావొచ్చిందన్నారు. 2వ తేదీ నుంచి తిరిగి రెండో విడత ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తానన్నారు. సమావేశంలో జడ్పీటీసీ కట్టా అజయ్‌బాబు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, నాయకులు లక్కినేని రఘు, కీసర వెంకటేశ్వరరెడ్డి, కాటంనేని వెంకటేశ్వరరావు, పెడకంటి రామకృష్ణ, బోబోలు లక్ష్మణరావు, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

**సీఎం సభ ఏర్పాట్ల పరిశీలన**

కల్లూరు పట్టణంలో ఎన్ఎస్‌పీ క్రాస్‌రోడ్డు సమీపంలోని 50 ఎకరాల్లో 1వ తేదీన సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ జరుగనున్న విషయం తెలిసిందే. సభ ఏర్పాట్లను సోమవారం ఎమ్మెల్యే సండ్ర వెంటకవీరయ్య పరిశీలించారు. అధికారులు, నాయకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఏసీపీ రామానుజం, సీఐ హనూక్, ఎస్సై రఘు, ఆర్అండ్‌బీ ఈఈ హేమలత తదితరులున్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారమే నా ఎజెండా

**బీఆర్ఎస్ పాలేరు ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ**

కూసుమంచి (నేలకొండపల్లి), అక్టోబర్ 30: పాలేరు నియోజకవర్గంలో నెలకొన్న ప్రజాసమస్యలను పరిష్కరించడమే తన ఎజెండా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నేలకొండపల్లి మండల పరిధిలోని గోకినేపల్లి, ఆచార్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, కోరట్లగూడెం, అమ్మగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించారు. అభివృద్ధిపై సీఎం కేసీఆర్‌కు స్పష్టమైన అవగాహన ఉందన్నారు. ప్రజాసంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకునే కేసీఆర్ మ్యానిఫెస్టో రూపొందించారన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న ఎస్సీ కుటుంబాలకు దళితబంధు వర్తింపజేస్తామన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ.. కందాళ ఉపేందర్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు 30 రోజులు శ్రమించాలన్నారు. గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రచారంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంత, ఎంపీపీ వజ్జా రమ్య, రైతు బంధు సమితి సభ్యుడు సతీశ్, ముఖ్యనాయకులు బొల్లికొండ వెంకటనారాయణ, రాజు, శేషు పాల్గొన్నారు.



మహిళలతో కలిసి ఆడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ

# వ్యాపార వర్గాలకు అండగా ఉంటా..

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల**

మధిర టౌన్, అక్టోబర్ 30: మధిర పట్టణ పరిధిలోని అన్ని రకాల వ్యాపార వర్గాలకు అండగా ఉంటానని బీఆర్ఎస్ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి సోమవారం ఆయన పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి ఎన్నికల్లో గెలిపించాలని లింగాల కోరారు. ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు కనుమూరి వెంకటేశ్వరరావు, మధిర ఏఎంసీ మాజీచైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, ముఖ్యనాయకులు అరిగె శ్రీనివాసరావు, శీలం విద్యాలత, బిక్కి ప్రసాద్, వైవీ అప్పారావు, డోకుపర్తి సత్యంబాబు, కపిలవాయి జగన్మోహన్‌రావు, పల్లపోతు ప్రసాదరావు, భువనగిరి నారాయణరావు, దాచేపల్లి రాము, నంబూరి రాము, చలువాది కృష్ణమూర్తి, పుల్లఖండం సత్యనారాయణమూర్తి, కోన శేఖర్, కాజా చక్రం, వేముల విశ్వనాథం, దొడ్డ నాగేశ్వరరావు, కోనా సుబ్బారావు పాల్గొన్నారు.



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న లింగాల కమల్‌రాజు



ఎన్నికల ప్రచారంలో లింగాల కమల్‌రాజు

# బీఆర్ఎస్ వెంటే ప్రజలు

**పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ**



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే

ఇల్లెందు, అక్టోబర్ 30: బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజాదరణ ఉందని, ప్రజల మద్దతు బీఆర్ఎస్‌కే ఉందని పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ అన్నారు. సోమవారం ఆమె పట్టణంలోని 1, 2, 22, 23, 24 వార్డుల్లో పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలు గడప గడపకు సంక్షేమ పథకాలు తీసుకెళ్లాలన్నారు. మున్సిపాలిటీ ప్రజలు ఎంతో చైతన్యవంతులన్నారు. అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను ఎన్నికల్లో గెలిపిస్తారన్నారు. ప్రచారంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, టీబీజీకేఎస్ నాయకుడు రంగనాథ్, వైస్ చైర్మన్ జానీపాషా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మదన్‌లాల్**

వైరా టౌన్, అక్టోబర్ 30: కాంగ్రెస్ పార్టీ నేతల కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, ప్రజాసంక్షేమం కోసం పనిచేసే బీఆర్ఎస్‌ను ఎన్నికల్లో గెలిపించుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు మదన్‌లాల్ పిలుపునిచ్చారు. వైరా మండలంలోని పాలడుగుకు చెందిన సుమారు 40 కుటుంబాలు సోమవారం స్థానిక నాయకుడు పఠాన్ కరీముల్లా ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరాయి. పార్టీలో చేరిన వారికి మదన్‌లాల్ గులాబీ కండువాలు కప్పి దిశానిర్దేశం చేశారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోకు ఆకర్షితులై ఎక్కువ మంది గులాబీ పార్టీలో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, వర్తక సంఘం అధ్యక్షుడు, కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, ముఖ్యనేతలు కృష్ణమూర్తి, కాపా మురళీకృష్ణ, బానోతు సక్కుభాయి, మేడూరి రామారావు, కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, మాచర్ల ఆదినారాయణ, బట్టా భద్రయ్య, సాదం రామారావు, మిట్టపల్లి సత్యంబాబు, ఇరుపార్శపు భాస్కర్‌రావు, కామినేని శ్రీనివాసరావు, శెట్టిపల్లి శ్రీనివాసరావు, గుజ్జర్లపూడి దేవరాజు, ఏదునూరి శ్రీను, మరికంటి శివ, నల్లబోలు వెంకటరెడ్డి, నూకల వాసు, యంప్రాతి గోపాలరావు, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, మెండెం కృష్ణంరాజు, ఇలారపు వాసు, నందిగామ మనోహర్, తడికమళ్ల నాగేశ్వరరావు, వేల్పుల మురళి తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో మదన్‌లాల్

## బీఆర్ఎస్‌లోకి ‘మాదినేని’

వైరా పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాదినేని రాము సోమవారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు. త్వరలో తన అనుచరులూ బీఆర్ఎస్‌లో చేరతారని మాదినేని ప్రకటించారు.



మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైనా సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616